మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

22.1.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 273 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..

ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## టీమిండియా భారీ విజయం






# నాకేదైనా జరిగితే.. ఇరాన్ ఔట్

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 4

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం

గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్



# గణతంత్ర దినోత్సవ వేళ ఉగ్రదాడులకు ప్లాన్

### హెచ్చరించిన నిఘా వర్గాలు

4 గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని భారత్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా వర్గాల తాజా సమాచారం. ఈ సమాచారంతో ఢిల్లీలో భద్రతా బలగాలు బుధవారం నాడు అప్రమత్తమయ్యాయి.

# పాలన చేతకాక నిరాధార ఆరోపణలు

### ఉత్తుత్తి ఆర్భాటమే! ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే**

**ఫామ్ హౌస్లో మాజీ మంత్రి హరీష్ రావుతో గులాబీ బాస్ కేసీఆర్**

ప్రభుత్వం కక్షసాధింపు చర్యలతో తమ మనోధైర్యం దెబ్బతీయ లేదని, ఇదంతా ఉత్తుత్తి కేసేనని గులాబీ బాస్ కేసీఆర్ తనను కలిసిన మాజీ మంత్రి హరీష్ రావుకు చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రజలను తప్పు దోవపట్టించి పబ్బం గడుపు కునేలా వ్యవహ రిస్తున్నదని, త్వరలో వాస్తవాలు బైటికి వచ్చి ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత మరింత తీవ్రరూపం దాల్చనుందని, ఇందుకు ప్రభుత్వ కక్షపూరిత విధానాలు కారణమవుతాయని కేసీఆర్ అభిప్రాయపడ్డారు.



3



# దావోస్ సదస్సుకు ఫాలో అప్

### వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సీఎం రేవంత్ ప్రతిపాదన

**వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు**

**వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు**

**హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం**

**రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు**

**జనతా న్యూస్, హైదరాబాద్ :** వరల్డ్ ఎనమిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ మిగతా 2 లో

## టాటా ఛైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

**స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని వినతి**

**తెలంగాణలో ఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధం**



# మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం



స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు

కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం

మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్ 3



# అడిషనల్ కలెక్టర్ అక్రమాస్తుల గుట్టురట్టు

### ఏసీబీకి చిక్కిన హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

వందకోట్ల ఆస్తులు గుర్తింపు.. కొనసాగుతున్న విచారణ 2

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం

అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం

ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

.. వివరాలు 2లో

# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

### అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం

### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



2

## మున్సిపల్ ఎన్నికల వేళ 47 మంది కమిషనర్ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం



.. వివరాలు 2లో

# మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

### ఎవరు కోరినా మద్దతు ఇస్తాం

ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు

మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత



4

మనేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
గురువారం 22 జనవరి 2026


# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

**జగిత్యాల :** తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరపున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం' అని భట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ అడిషనల్ కలెక్టర్ అక్రమాస్తుల గుట్టురట్టు

## ఏసీబీకి చిక్కిన హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

## వందకోట్ల ఆస్తులు గుర్తింపు..కొనసాగుతున్న విచారణ

**హన్మకొండ :** తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏసీబీ, తాజాగా హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో సోదాలు నిర్వహించి మరో భారీ కుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చింది. ఒక ఫైల్ ప్రాసెసింగ్ కోసం లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులకు చిక్కిన వెంకట్ రెడ్డి అక్రమ సామ్రాజ్యం వందల కోట్లలో ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడ , హన్మకొండలోని ఆయనకు సంబంధించిన నివాసాల్లో ఏకకాలంలో నిర్వహించిన ఈ సోదాల్లో సుమారు 100 కోట్ల విలువైన అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. ఈ సోదాల్లో అధికారులు విస్తుపోయే రీతిలో ఆస్తులను కనుగొన్నారు. ఎల్‌బీ నగర్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో రెండు విలాసవంతమైన విల్లాలు, వివిధ ప్రాంతాల్లో 10 ప్లాట్లు , 14 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వెంకట్ రెడ్డి నివాసం , బ్యాంక్ లాకర్ల నుండి సుమారు 2 కిలోల బంగారం, 0 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్‌ను అధికారులు గుర్తించారు. తన అధికారిక పదవిని అడ్డం పెట్టుకుని బినామీల పేరుతో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఈ అధికారి వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ప్రస్తుతం ఏసీబీ అధికారులు దాడులను ముగించి, స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా విచారణను వేగవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ 47 మంది కమిషనర్ల బదిలీ

## తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.

ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.

ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.

నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).

నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.

కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.

టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్

జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ.

ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).

ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ.

జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ.

పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.

# బోటి తండాలో విషాదం

## అనారోగ్యంతో సర్పంచ్ కన్నుమూత

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండల పరిధిలోని బోటితండా గ్రామ సర్పంచ్ భూక్య తులసీరామ్(45) కన్నుమూశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన్ను ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే తులసీరామ్ పరిస్థితి మరింత క్షీణించింది. దీంతో అక్కడి వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ తులసీరామ్ కన్నుమూశారు. తులసీరామ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సర్పంచ్ తులసీరామ్ మృతితో బోటితండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తులసీరామ్ మృతి పట్ల మండలంలోని ఇతర సర్పంచ్‌లు, వివిధ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

# దావోస్ సదస్సుకు ఫాలో అప్

మొదటి పేజీ తరువాయి

కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డ్యుక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో

పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.



## హైదరాబాద్‌లో తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

### సిఎం రేవంత్‌తో లోరియల్ సంస్థసిఇవో భేటీ

ప్రపంచంలోనే తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్లో ప్రారంభించనుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లోరియల్ సీఈవో నికోలస్ హియోరోనిమస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ?టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ జీసీసీ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలవనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియెరోనిమస్ తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది. నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను లోరియల్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోరియల్ జీసీసీని హైదరాబాద్‌కు తీసుకురావాలన్న ఆలోచనపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తి చూపారని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ?టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోందని మంత్రి అన్నారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డోనాల్డ్స్, హినెకెన్ , జాగర్ , కోస్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (÷ంఎఊ) గురించి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా వివరించింది. జీసీసీతో పాటు మాన్యుఫాక్షరింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని లోరియల్ను ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హియెరోనిమస్ సానుకూలంగా స్పందించారు.

### టాటా చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలావుంటే ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ , తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదికసదస్సులో భాగంగా దావోస్‌లో.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ ఆ్ఞ÷ర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో సర్క్యులర్ వాటర్ వినియోగం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిన సీఎస్ఆర్ వ్యయాలు వంటి అంశాల్లో తెలంగాణతో కలిసి పనిచేసే అవకాశాలపై కూడా చర్చించారు.

### హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

#### దావోస్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డితో అవగాహన

ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్-స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

# దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

## సిఎం రేవంత్‌తో కలసి సదస్సుకు హాజరు

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు.



సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడి

## 6వేల కోట్ల పెట్టుబడికి స్లోవేకియా సంస్థ అంగీకారం

క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్ , భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడిందని.. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణ లో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు అంటే సుమారు రూ.6,000 కోట్లు అని వెల్లడించారు.

# పాలన చేతకాక నిరాధార ఆరోపణలు

## ఉత్తుత్తి ఆర్భాటమే! ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ డైవర్షన్ పాలిటిక్స్లో భాగమే**

**ఫామ్ హౌస్లో మాజీ మంత్రి హరీష్ రావుతో గులాబీ బాస్ కేసీఆర్**



**హైదరాబాద్ :** ప్రభుత్వం కక్షసాధింపు చర్యలతో తమ మనోధైర్యం దెబ్బతీయ లేదని, ఇదంతా ఉత్తుత్తి కేసేనని గులాబీ బాస్ కేసీఆర్ తనను కలిసిన మాజీ మంత్రి హరీష్ రావుకు చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రజలను తప్పు దోవపట్టించి పబ్బం గడుపు కునేలా వ్యవహ రిస్తున్నదని, త్వరలో వాస్తవాలు బైటికి వచ్చి ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత మరింత తీవ్రరూపం దాల్చనుందని, ఇందుకు ప్రభుత్వ కక్షపూరిత విధానాలు కారణమవుతాయని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. పాలనపై, ప్రజా సంక్షేమంపై దృష్టిపెట్టాల్సిన పాలకులు కేవలం సంకుచిత ఆలోచనలతో, రాజకీయ దుగ్ధతో విపక్షాలను ఇబ్బందులకు గురిచేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వాస్తవాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను తెలియజెప్పాల్సిన సమయం దగ్గరపడిందని బీఆరఎస్ సుప్రీం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన బీఆరఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు బుధవారం ఎర్రవెల్లి ఫాంహౌస్లోలో గులాబీ బాస్ కేసీఆర్ తో సమావేశం అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మంగళవారం సిట్ విచారణకు హరీశ్ రావు హాజరైన నేపథ్యంలో మరుసటి రోజే ఆయన కేసీఆర్ తో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీ సందర్భంగా విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు తాను ఇచ్చిన సమధానాలపై హరీశ్ రావు కేసీఆర్ తో చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాజా రాజకీయ పరిణామాలపై హరీశ్ రావుకు గూలాబీ బాస్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. కాగా, తన ఫోన్నూ ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు కొన్ని స్క్రీన్ షాట్లు, వాట్సాప్ స్క్రీన్ షాట్ వివరాలను చూపారని, అయితే తాను వాటిని నకిలీవిగా కొట్టిపారేసినట్లు ఆయన కేసీఆర్కు వివరించారు. ఈ విచారణ సందర్భంగా తాను నోట్ చేసుకున్న సిట్ ప్రశ్నలను కేసీఆర్కు వివరించి న్యాయపరమైన విషయాలపై ఇరువురు చర్చించున్నట్లు తెలిసింది. గతంలో కాళేశ్వరం విచారణలో కమిషన్ తరహాలోనే పలు అంశాలపై పూర్తిస్థాయిలో స్పష్టతనిచ్చానని, ఆర్థికశాఖ మంత్రి హోదాలో అధికారికంగానే ఎసఐబీకి పరికరాల కొనుగోలుకు నిధుల విడుదల చేసిన తీరును సిట్కు తెలిపినట్లు వెల్లడించారు. పైనుంచి ఎవరి ఆదేశాలు వచ్చాయని పట్టుపట్టి అడిగిన తీరుతోపాటు, మీఫోన్ను ఎవరు ట్యాప్ చేయించారని అడిగినట్లు కేసీఆర్కు వెల్లడించినట్లు సమాచారం. సిట్ విచారణ అంతా బీఆరఎస్ శ్రేణుల్లో గందరగోళం నింపి, అందరిలో అనుమానాలు సృష్టించే ధోరణిలో ఉందని, ఆధారాలు లేని ఆరోపణలతో సమయం వృధా చేసి ప్రభుత్వ వైఫల్యాలు, మంత్రులు, సీఎం మధ్య నడుస్తున్న వార్ను పక్కదారి పట్టించేలా ఫోన్ ట్యాపింగ్ కేసును “ వాడుకుంటున్నారని అభిప్రాయపడిన నేతలు పార్టీలో విషయం చర్చించి కార్యకర్తలను అయోమయానికి గురికాకుంగా చూడాలని ఆదేశించినట్లు తెలిసింది.

# సింగరేణిపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

## కవిత ప్రశ్నలకు సమాధనం చెప్పండి: పొన్నం

**హైదరాబాద్ :** సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లు అప్పగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వాళ్లు.. ఇప్పుడు చెడ్డవాళ్లయ్యారా అని మంత్రి ప్రశ్నించారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నం మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎంతో అవినీతి జరిగినట్లు కవిత చెప్పారని.. ఆమె ప్రశ్నలకు ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వలేదన్నారు. హిల్ట్ పాలసీలపైనా ఇలాగే ఆరోపణలు చేశారని.. అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి పారిపోయారని చెప్పారు.

# రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

## నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ :** శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్దికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెలేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం

**స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు**

**కాంగ్రెస్కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం**

**మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**హైదరాబాద్,జనవరి21 :** మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా చెప్తోన్న గ్రీన్ కోతో దావోస్లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్లో మీడియాతో చిట్చాట్లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్ప.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్లగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జ్లు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళనలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం.స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు.ఎన్నికలు లేని నాయకులు, ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం.లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు.స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడించారు.స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు.సింగరేణిపై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ప్రూవ్ చెయ్యి.ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్లో గ్రీన్ కోతో చర్చలు జరుపుతున్నారు.

ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళు అవుతారు ఎలా..? హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చలేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతాం అన్నారు. రేవంత్లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

# ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

**తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**రైతులకు 25 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా డిమాండ్**

**హైదరాబాద్,జనవరి21 :** తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళనకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్రంనాటి సంక్షోభ పరిస్థితులు తెలంగాణవ్యాప్తంగా నెలకొని ఉన్నాయనడానికి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్

సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు.

వివరాల్లోకి వెళితే.. అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటనలు జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన కోడెల సదానందం (42) పోతులవాయి శివారులో తనకున్న 4 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాడు. పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.2 లక్షలకుపైగా అప్పు అలాగే ఉండిపోయింది. అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇం ట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బతుకమ్మతండాకు చెందిన రైతు దేవ్సోత్ సర్వేశ్ (57) తనకున్న ఎకరం ఐదు గుంటల పొలంలో బోరు వేశాడు. ఇల్లు కట్టి, ఇద్దరు కుమారుల పెండ్లి చేయడానికి రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు ఎక్కువయ్యే సరికి వాటిని ఎలా తీర్చాలో తెలియక మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో ఈనెల 11న పెద్దకొడుకు అనిల్కు ఫోన్చేసి గడ్డిమందు తాగినట్టు చెప్పాడు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడ నుంచి హైదరాబాద్లోని గాం ధీ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పి ట్గావ్ గ్రామానికి చెందిన రైతు జాదవ్ అంకుష్ (33) తనకున్న మూడెకరాల్లో పత్తి, కంది సాగు చేశాడు. ఇందుకోసం అప్పులు తీసుకున్నాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మానసిక వేదనకు గు రైన అంకుష్ ఈనెల 18న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆదిలాబాద్లోని రిమ్స్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

**బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం**

**అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం**

**ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం**


**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**న్యూఢిల్లీ,జనవరి21 :** సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్ను ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంశాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# నాకేదైనా జరిగితే.. ఇరాన్ ఔట్

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు




**వాషింగ్టన్ :** ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ (ఎసజీని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

# ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

## అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం

## గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్

**దావోస్ :** ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ది చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

# ఢిల్లీలో మరోమారు క్షీణించిన గాలి నాణ్యత



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా క్షీణించాయి. గతంకంటే గాలి నాణ్యతలు కొంత మెరుగుపడినప్పటికీ.. ఎక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీలోనే కొనసాగతున్నాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 339గా వద్ద నమోదైంది. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. మంగళవారం ఎక్యూఐ 395 స్థాయిల వద్ద నమోదైంది. నిన్నటికంటే ఈరోజుకి గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయని సిపిసిబి వెల్లడించింది. గా, ఢిల్లీలో 30 వాతావరణ పర్యవేక్షణా కేంద్రాల్లో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదయ్యాయి. ఎనిమిది కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదైనట్లు సమీర్ యాప్ సమాచారం తెలిపినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో జహంగిర్‌పూర్‌లో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయి. అక్కడ ఎక్యూఐ స్థాయిలు 390గా నమోదైనట్లు సిపిసిబి పేర్కొంది.

# కాలం కలసి వస్తే అన్నే సీఎం

## డికే శివకుమార్ తమ్ముడు సురేశ్ వ్యాఖ్య

**బెంగళూరు :** అధికారం శాశ్వతం కాదు, అంతకుమించి ఓపిక కూడా శాశ్వతమని చెప్పలేమని తలరాత రాసి ఉంటే మా అన్న డీకే శివకుమార్ సీఎం అవుతాడని మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. సదాశివనగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారన్నారు. ఎమ్మెల్యేలను దృష్టిలో ఉంచుకుని వేచిచూస్తున్నామన్నారు. రాజకీయాలే కాదు ఏ రంగంలోనైనా ఉన్నతస్థానం అంత సులువుగా దక్కదు. ముఖ్యమంత్రి పదవి మా అన్నకు అంత సులువుగా లభించనుందని చెప్పలేం. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. మా లక్ష్యం 2028 ఎన్నికలు అన్నారు. పార్టీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని ఓపికగా ఉన్నామన్నారు. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నందున క్రమశిక్షణ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేందప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పుల ద్వారా రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి వస్తే స్వాగతమన్నారు. మేము జాతీయ రాజకీయాల్లోకి వెళ్లమని సూచించినవారం కాదని, అలా అని రాష్ట్ర రాజకీయాలకు రావాలని కోరమన్నారు. వారి పార్టీకి ఆయనే అధిపతి అని, ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల గడువు ఉందన్నారు. శాసనసభ సమావేశాలు ముగిశాక అధిష్ఠానం ఢిల్లీకి పిలిచే అవకాశం ఉందన్నారు. అవకాశం ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేమంటూ సమావేశాన్ని ముగించారు.

# గణతంత్ర దినోత్సవ వేళ ఉగ్రదాడులకు ప్లాన్

## హెచ్చరించిన నిఘా వర్గాలు



**న్యూఢిల్లీ :** గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని భారత్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా వర్గాల తాజా సమాచారం. ఈ సమాచారంతో ఢిల్లీలో భద్రతా బలగాలు బుధవారంనాడు అప్రమత్తమయ్యాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఈ ఉగ్రదాడులకు సహకరించనున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. జనవరి 26న దేశంలోని పలు ప్రాంతాల్లో జరిపే ఈ దాడులకు '26-26' అనే కోడ్ నేమ్ పెట్టినట్టు తెలిపాయి. దేశంలోని పలు ఆలయాలు, నగరాలతో పాటు అయోధ్యలోని రామాలయం, జమ్మూలోని రఘునాథ్ ఆలయం ఉగ్రవాదుల టాగ్గెట్‌లో ఉన్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్, పంజాబ్ బేస్డ్ గ్యాంగ్‌స్టర్లతో ఐఎస్ఐ ఈ ఉగ్రదాడులకు ఎ÷-లాన్ చేస్తున్నట్టు పేర్కొన్నాయి. గత నవంబర్‌లో ఎర్రకోట వెలుపల జరిగిన కారుబాంబు పేలుడు ఘటన వెనుక జైషే మహ్మద్ ఉంది. కాగా, నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు జమ్మూ కశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. అనుమానితుల పోస్టర్లను ఢిల్లీలో పలు చోట్ల ఏర్పాటు చేశారు. ప్రధానంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గా ల్లో వీటిని ఉంచారు. గత ఏడాది ఏప్రిల్‌లో లష్కరే తొయి బా ఉగ్రసంస్థ పహల్గాంలో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయా రు. గత వారం లష్కరే సంస్థ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదాని కి కట్టుబడి ఉన్నామని బహిరంగంగా ప్రకటించింది. హిందువులకు వ్యతిరేకంగా లష్కరే కమాండర్ విద్వేషపూరిత ప్రసంగం చేశాడు. హిందువుల కుత్తుకలు కోసినప్పుడే 'ఫ్రీడం' సాధ్యమని పీఓకేలో జరిగిన ఒక కార్యక్రమంలో అబూ మూసా కశ్మీరీ చేసిన ప్రసంగం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా కశ్మీరీ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. దీంతో భారత్‌పై దాడులకు మరింత భారీ కుట్ర చేసే అవకాశా లు ఉండవచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

## ఎవరు కోరినా మద్దతు ఇస్తాం

## ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు

## మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణ జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని, అందుకే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తమ సంస్థ పోటీ చేయడం లేదని అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి వేడుకల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరు మద్దతు కోరినా ఇస్తామని, అవసరమైన చోట తాను స్వయంగా ప్రచారం చేస్తానని కవిత ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తోందని, దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బీసీలను మభ్యపెడుతున్నాయని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తుది దశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదని కవిత అన్నారు. "గుంపు మేస్త్రీ (రేవంత్ రెడ్డి), గుంట నక్క (హరీష్ రావు) ఇద్దరూ కలిసే ఉన్నారు. విచారణ పేరుతో డ్రామాలు ఆడుతున్నారు" అని ఘాటుగా విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని డైవర్ట్ చేయడానికే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చి హడావిడి చేస్తున్నారని ఆరోపించారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని, జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని హింట్ ఇచ్చారు. పార్టీ పేరు ఇంకా ఖరారు కాలేదని, 'తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి' అనే సూచనలు వస్తున్నాయని తెలిపారు. తన ప్రధాన టార్గెట్ హరీష్ రావు అని, కేటీఆర్‌ను కూడా వదిలేది లేదని, బలమైన పొలిటికల్ ఎజెండాతో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని, కేసీఆర్ నోటీసుల అంశం తనకు తెలియదని చెప్పారు. ట్యాంక్ బండ్ పై ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్చి 10వ తేదీతో 'జాగృతి జనంబాట' ముగుస్తుందని, ఆ తర్వాత మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని హెచ్చరించారు.

# కుక్కల గురించి కాదు... భర్తలను చంపుతున్న వారి సంగతేంటి

## రేణూదేశాయ్‌కు విహెచ్ చురకలు

**హైదరాబాద్,జనవరి21 :** రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని.. మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు. ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# సరూర్ నగర్ చెరువు పునరుద్ధరణ

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి21 :** సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# మేడారంలో జాతర సందడి

## భారీగా తరలి వస్తున్న భక్త జనం

## ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ

## గద్దెల వద్ద పూజులరు ప్రత్యేక పూజలు

**ములుగు,జనవరి21 :** మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండుగను పూజారులు - అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారలమ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమే రలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# అండర్-19 క్రికెట్‌లో తుఫాన్ ఇన్నింగ్స్

గత కొన్ని నెలలుగా అండర్-19 క్రికెట్‌లో కొన్ని తుఫాన్ ఇన్నింగ్స్‌లు కనిపించాయి. మొదట, వైభవ్ సూర్యవంశీ అండర్-19 వన్డేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు. ఆ తర్వాత, సూర్యవంశీ వేగవంతమైన సెంచరీ రికార్డును పాకిస్తాన్‌కు చెందిన సమీర్ మిన్హాస్ బద్దలు కొట్టాడు. ఇప్పుడు, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ విల్ మలాజ్‌జుక్ అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించాడు. 18 ఏళ్ల ఆస్ట్రేలియన్ ఓపెనర్ జపాన్‌పై అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించాడు. అండర్-19 ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ బ్యాట్స్‌మన్ నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు.జనవరి 20, 2026న జరిగిన అండర్-19 ప్రపంచ కప్ మ్యాచ్‌లో జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన విల్ మలాచిక్ 55 బంతుల్లో 102 పరుగులు చేశాడు. ఇందులో 5 సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి. ఈ సమయంలో, అతను 51 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఇది అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీగా కొత్త రికార్డుగా మారింది. గతంలో, ఈ రికార్డు పాకిస్తాన్‌కు చెందిన ఖాసిం అక్రమ్ పేరు మీద ఉంది. అతను 2022 అండర్-19 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై చేశాడు. అప్పుడు ఖాసిం అక్రమ్ 63 బంతుల్లో సెంచరీ చేశాడు. అయితే, ఆస్ట్రేలియా ఓపెనర్ విల్ మలాచిక్ 12 బంతులు తక్కువ ఆడి ఖాసిం అక్రమ్ రికార్డును బద్దలు కొట్టాడు.51 బంతుల్లో సెంచరీతో, విల్ మాలెచిక్ అండర్-19 ప్రపంచ కప్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అండర్-19 వన్డే చరిత్రలో అలా చేసిన రెండవ బ్యాట్స్‌మన్ కూడా అతను. అండర్-19 వన్డేల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ప్రపంచ రికార్డు పాకిస్తాన్ ఓపెనర్ సమీర్ మిన్హాస్ పేరిట ఉంది. అతను 41 బంతుల్లో ఈ సెంచరీ చేశాడు.



భారతదేశానికి చెందిన వైభవ్ సూర్యవంశీ అండర్-19 వన్డేల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన మూడవ బ్యాట్స్‌మన్. అతను 52 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. విల్ మలాచిక్ సెంచరీతో ఆస్ట్రేలియా 125 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో జపాన్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన జపాన్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, ఆస్ట్రేలియా 29.2 ఓవర్లలో 2 వికెట్లకు 202 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీని 51 బంతుల్లో నమోదు చేసినందుకు విల్ మలాచిక్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# ప్రపంచకప్ గెలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఉండాలి

## మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సూచన



ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియా విజేతగా నిలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. అసలు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో 2-1తో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే.38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. దాంతో టీమ్‌మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పరాజయం నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మనోజ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉంది? ఇప్పటికీ రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగి ఉంటే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఫలితం మరోలా ఉండేది. ఎందుకంటే రోహిత్ శర్మ సారథ్యంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు జట్టు సరైన దిశలో నడుస్తుందని నేను భావించాను.ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. రోహిత్ శర్మకు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలి. వన్డే ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో బీసీసీఐ తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకోవాలి. ఇది ప్రపంచకప్‌కు సంబంధించిన విషయం. ఏదో ఒక ద్వైపాక్షిక సిరీస్ లేదా సాధారణ టోర్నీ గురించి మనం మాట్లాడటం లేదు. దేశం గర్వించే మెగా టోర్నీ కోసం అనుభవం కలిగిన సారథి అవసరం.రోహిత్ శర్మకు అపారమైన అనుభవం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా అనుభవం లేదు. రోహిత్ అతని కంటే చాలా ముందున్నాడు. అనుభవం కలిగిన కెప్టెనా? కాదా? అనేది వారి ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పులు, ఏ బౌలర్‌తో ఏ ఎండ్ నుంచి బౌలింగ్ చేయిస్తున్నారు? అనే విషయాలతో తెలిసిపోతుంది.హిత్ శర్మ.. శుభ్‌మన్ గిల్ కంటే ఎంతో గొప్ప సారథి. అందుకే హిట్ మ్యాన్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో కూడా భారత్ ప్రపంచకప్ గెలవవచ్చు. కానీ రోహిత్‌తో పోల్చినప్పుడు అతను అనుభవం లేని కెప్టెన్‌గా కనిపిస్తున్నాడు. గిల్ కెప్టెన్సీలో కంటే రోహిత్ సారథ్యంలో టీమిండియా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.




# టీమిండియా భారీ విజయం

**తొలి టీ20లో న్యూజిలాండ్‌పై 48 పరుగులే తేడాతో భారత్ ఘన విజయం**

**తొలుత 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా**

**ఛేజింగ్ లో 7 వికెట్లకు 190 పరుగులే చేసిన కివీస్**

నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 48 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించింది. 239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ చివరికి 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఈ విజయంతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ (10), ఇషాన్ కిషన్ (8) స్వల్ప స్కోర్లకే ఔటయ్యారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ, కేవలం 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 84 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో రింకూ సింగ్ 20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 44 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడంతో భారత జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

భారీ లక్ష్యఛేదనలో కివీస్ కు ఆదిలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్ డెవాన్ కాన్వే (0), రచిన్ రవీంద్ర (1) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. అయితే, గ్లెన్ ఫిలిప్స్ 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 78 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. అతనికి మార్క్ చాప్‌మన్ (39) జత కలిసినప్పటికీ, భారీ లక్ష్యం ముందు వారి పోరాటం సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో కివీస్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 190 పరుగులకే పరిమితమైంది.

భారత బౌలర్లలో శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు పడగొట్టగా, అర్షదీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.



# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ!

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే అత్యధిక హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 5వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా అభిషేక్ శర్మ ఈ ఫీట్ సాధించాడు.అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే హాఫ్ సెంచరీ సాధించడం అభిషేక్ శర్మకు ఇది 8వ సారి. ఈ క్రమంలో అతను ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వెస్టిండీస్ ప్లేయర్ ఎవిన్ లూయిస్‌లను అధిగమించాడు. ఈ ముగ్గురు బ్యాటర్లు 25 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా భారత బ్యాటర్ నమోదు చేసిన టీ20 హాఫ్ సెంచరీ కూడా ఇదే. ఈ క్రమంలో అతను కేఎల్ రాహుల్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అభిషేక్ శర్మ అధిగమించాడు. ఈ ఇద్దరూ 23 బంతుల్లో న్యూజిలాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించగా.. అభిషేక్ శర్మ 22 బంతుల్లో హాఫ్ సెంచరీ బాది ఈ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.ఈ మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌తో 84 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అతని విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# టీ20 ప్రపంచ కప్ 15 జట్ల స్క్వాడ్స్ విడుదల




టీ20 ప్రపంచ కప్ కోసం 15 జట్లను ప్రకటించారు. అంతకుముందు, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. దీని తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్లను ప్రకటించాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కూడా తమ టీ20 ప్రపంచ కప్ జట్లను ప్రకటించాయి. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**జింబాబ్వే:** సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్లే, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, క్లైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, బ్లెస్సింగ్ ముజారబానీ, రిచెర్డ్ నైగ్రావానీ, బ్లెస్సింగ్ ముజారబానీ,

**ఇంగ్లాండ్ టీ20 జట్టు (తాత్కాలిక):** హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యాక్ వుడ్.

**ఆస్ట్రేలియా టీ20 జట్టు (తాత్కాలిక):** మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

**ఒమన్ టీ20 జట్టు:** జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా ఫైసల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితీన్.

**దక్షిణాఫ్రికా టీ20 జట్టు:** ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్, జార్జి లిన్నియా, జార్జి లిన్నియా.

**నెదర్లాండ్స్ టీ20 జట్టు:** స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోహ్ క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ క్లైన్, మైఖేల్ లెవిట్, జాక్ లియోన్-కాచెట్, మాక్స్ ఓ'డౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ మ్వెలోఫ్, టిమ్ వాన్ మ్వెలోఫ్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.

**ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు:** రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సైదిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీజే దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.

**నమీబియా జట్టు:** గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, జేజీ స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్ స్టీన్‌క్యాంప్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ-ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, జేజ బాల్ట్, డిలాన్ లీచర్, ప్రీ హీంగెబర్గ్, మాక్స్ హింగో.

**న్యూజిలాండ్ టీ20 జట్టు:** మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.

**ఐర్లాండ్ టీ20 జట్టు:** పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ కాలిట్జ్, కర్టిస్ కాంపర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్కార్తీ, హ్యారీ టెక్టర్, టిమ్ టెక్టర్, లోర్కాన్ టక్కర్, బెన్ వైట్, క్రెయిగ్ యంగ్

**బంగ్లాదేశ్:** లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షక్ మహేదీ హసన్, రిషాద్ హొస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తన్‌జీమ్ ఎ హసన్, తన్‌జీమ్ ఎ హసన్.

**ఇటలీ టీ20 జట్టు:** వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నక్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్, గ్రాంట్ స్మత్స్.

**నేపాల్ టీ20 జట్టు:** రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ భుర్టెల్, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కమీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝా, బి షేర్ రాజభమ్సి, లోకేశ్ రాజభంసీ, లోకేశ్

**కెనడా టీ20 జట్టు:** దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్‌వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాక్రే, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్ తత్గూర్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ యూ జాఫ్రే, శివంబ్రా శర్మ, మోబ్రా షర్యస్ యువరాజ్ సమ్రా.

**భారత టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్, రింకూ సింగ్.

# అనుకున్న టైమ్‌కే వారణాసి విడుదల

సూపర్‌స్టార్ మహేశ్ బాబు ,దర్శకధీరుడు రాజమౌళి కలయికలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'పై ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, విడుదల సంవత్సరాన్ని కూడా మేకర్స్ వెల్లడించారు. అయితే రాజమౌళి సినిమాలు అనుకున్న షెడ్యూల్‌కు కచ్చితంగా పూర్తవుతాయా అనే సందేహం ప్రేక్షకుల్లో కొత్తది కాదు. గత చిత్రాల అనుభవం నేపథ్యంలో, 'వారణాసి' నిజంగా 2027లో విడుదల అవుతుందా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో గట్టిగానే వినిపించాయి. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం మరోసారి స్పందించి, సినిమా 2027లోనే ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టత ఇచ్చింది. ఈ ప్రకటనతో కొంతమంది అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు మాత్రం ఇంకా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉగాది లేదా శ్రీరామనవమి లాంటి పండుగ సీజన్‌లో సినిమా విడుదలయ్యే అవకాశముందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. అయితే, ఇంకా ఏడాది మాత్రమే మిగిలి ఉండటంతో అంత భారీ ప్రాజెక్ట్‌ను ఆలోపు పూర్తి చేయగలరా అనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇది మహేశ్ కెరీర్‌లోనే కాకుండా, ప్రియాంకకు కూడా ఒక ప్రత్యేకమైన ఇండియన్ ప్రాజెక్ట్‌గా మారనుంది. విలన్ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనుండటం మరో హైలైట్. అంతేకాదు, సినిమాలో ఒక కీలక ఘట్టంలో మహేశ్ బాబు రాముడి పాత్రలో కనిపిస్తారని రాజమౌళి ఇప్పటికే వెల్లడించడంతో ఈ అంశంపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'వారణాసి'ని టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో, భారతీయ పురాణాలు, ఆధునిక సైన్స్‌ను మేళవిస్తూ రూపొందిస్తున్నారని సమాచారం. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ టీమ్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అభిమానులు 'రిలీజ్ ఆలస్యమైనా పర్వాలేదు, కానీ ఇది లైఫ్‌టైమ్ ఎక్స్‌పీరియన్స్ మూవీ కావాలి' అంటూ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మేకర్స్ 2027 డేట్‌కు కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేసినప్పటికీ, ఈ సినిమా చుట్టూ ఉన్న క్యూరియాసిటీ మాత్రం రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. 'వారణాసి' ఎప్పుడు వచ్చినా, అది భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా ఉంది.



# పవన్ ఉస్తాద్ కోసం చంద్రబోస్ పట్టు

## మేనరిజానికి తగ్గట్లుగా బ్యాక్ గ్రౌండ్ సాంగ్



పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంఇ. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తుందని తెలిసిందే. తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ అందించారు మేకర్స్. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన బ్యాక్ గ్రౌండ్ సాంగ్ రెడీ అయింది. ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ సెన్సేషనల్ లిరిక్స్‌తో పవన్ స్టార్ మేనరిజాన్ని మరోసారి చూపించబోతుంది. వేచి ఉండండి.. అంటూ చంద్రబోస్ రిలిక్స్ సిద్ధం చేస్తున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతూ మరో బ్లాక్ బస్టర్ సాంగ్ రెడీ అవుతుందని చెప్పకనే చెబుతోంది. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజిషన్‌లో విశాల్ దడ్‌లానీ పాడిన రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం.. దేఖ్‌లేంగే సాలా సాంగ్ అంటూ లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ డ్యాన్స్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఇక భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్ తనదైన స్టైల్‌లో డైలాగ్స్ చెబుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ఎ÷-లాన్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# షాహిద్, తృప్తి దిమ్రిల ఓ రోమియో

బాలీవుడ్ వెండితెరపై మరో క్రేజీ కాంబినేషన్ సందడి చేయబోతోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్, సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రి జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ రొమాంటిక్ డ్రామా 'ఓ రోమియో'. ఈ చిత్రం వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గతంలో 'కమినే', 'హైదర్', 'రంగూన్' వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ నాలుగోసారి షాహిద్ కపూర్‌తో జతకడుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముంబై అండర్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ క్రైమ్ అండ్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన 'వైల్డ్' లుక్‌లో కనిపిస్తూ షాక్ ఇచ్చారు. ఒళ్లంతా టాటూలు, రక్తపు మరకలతో ఉన్న ఆయన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో తృప్తి దిమ్రితో పాటు నానా పటేకర్, అవినాష్ తివారీ, విక్రాంత్ మస్సే, దిశా పటానీ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది



# డెకాయిట్‌లో ముగిసిన మృణాల్ యాత్ర



టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. వరుసగా విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్న శేష్, ఇప్పుడు భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న తన తాజా చిత్రం 'డెకాయిట్' తో మరోసారి బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తనకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తిగా ముగించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ, సెట్స్‌లో తీసిన కొన్ని ప్రత్యేక ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. టీమ్ మొత్తం కలిసి ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇద్దరూ నటనలో మంచి అనుభవం ఉన్నవాళ్లే కావడంతో, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాలు బలంగా ఉండబోతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ హై వోల్టేజ్ డ్రామాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. మృణాల్ షూటింగ్ ముగియడంతో, ఇకపై సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. 'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన మృణాల్ ఠాకూర్, ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తిప్పేలా ఉంటుందని చిత్ర వర్గాలు సూచిస్తున్నాయి. ఇదిలా ఉంటే, 'డెకాయిట్' రిలీజ్ డేట్‌పై కూడా మేకర్స్ స్పష్టత ఇచ్చారు. ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఉగాది పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం, తెలుగు మరియు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. పండుగ సీజన్ కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఎప్పటిలాగే ఈసారి కూడా కొత్త తరహా కథను ఎంచుకున్నాడు. 'డెకాయిట్' ఒక రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. శేష్ లుక్, ప్రెజెంటేషన్ అన్నీ కొత్తగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలక్ష్మి భాస్కర్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించడం సినిమాకు అదనపు బలాన్ని ఇస్తోంది.

# పవన్ సార్..ప్రధాని స్థాయికి ఎదిగినా ఆశ్చర్యం లేదు

## నటి నిధి అగర్వాల్ సంలచన కామెంట్స్

తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను' అని నిధి అన్నారు.ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ హామీలపైన నిలయదీయండి

## మేడారం జాతరకు హుస్నాబాద్ బస్టాండ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు

- ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకన్న



హుస్నాబాద్,జనత న్యూస్: మేడారం జాతర సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న తెలిపారు. బుధవారం హుస్నాబాద్ బస్టాండ్‌లో జాతర స్పెషల్ ఏర్పాట్లను ఆయన పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రయాణికుల సౌకర్యార్థం తాగునీటి వసతి, టికెట్ల కోసం ప్రత్యేక క్యూ లైన్ల ఏర్పాటు, కూర్చోవడానికి టెంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్సుల నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ లకవత్ హరి, మెకానికల్ సూపర్వైజర్ స్వామి, ఆర్టీసీ సిబ్బంది సురేష్, విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ--టెక్నో పాఠశాలలో ఘనంగా 'ఖేల్ కి మస్త్' క్రీడా కార్యక్రమం



కరీంనగర్ , జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ--టెక్నో పాఠశాలలో 'అల్ఫోర్స్ ఖేల్ కి మస్త్' క్రీడా కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి తగ్గడంతో పాటు శారీరక, మానసిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల్లో ఆసక్తి, క్రమశిక్షణ, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భారతదేశంలో క్రీడారంగానికి విశేష ప్రాధాన్యత ఉందని, క్రీడల్లో రాణించడం ద్వారా అనేక మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఫుట్బాల్, వాలీబాల్, ఖో--ఖో, కబడ్డీ, స్కిప్పింగ్, చెస్, క్యారమ్స్ తదితర పోటీలను నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వార్షిక ప్రణాళికలో భాగంగా క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడాన్ని తల్లిదండ్రులు స్వాగతిస్తూ, విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో ఘనంగా 'లిటిల్ లెజెండ్స్ లీగ్'




కరీంనగర్ ఎ జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ (ప్రైమరీ క్యాంపస్) ప్రాంగణంలో 'లిటిల్ లెజెండ్స్ లీగ్' క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి అల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ క్రీడల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదని, వివిధ క్రీడలపై అవగాహన కలిగి ఉండడం వల్ల విద్యార్థులు తమకు అనుకూలమైన క్రీడలను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని స్థాయిల్లో జరిగే పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొంటూ, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు క్రీడా పోటీల్లో భాగంగా చిన్నారులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, బుక్ బ్యాలెన్స్, ఫ్రాగ్ జంపింగ్ తదితర వినోదాత్మక క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బాకీ కార్డును పంచిన మాజీ ఎమ్మెల్యే రసమయి



తిమ్మాపూర్, జనతా న్యూస్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఓటర్లు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల బాకీ కార్డును బీఆరఎస్ పార్టీ రిలీజ్ చేసింది. బుధ వారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆరఎస్ నాయకులు బాకీ కార్డును రిలీజ్ చేసి ప్రభుత్వ వైఫల్యాలను, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వైపుల్యాలను ఎండగట్టారు. షాపుల్లో ఇంటింటా రిలీజ్ కార్డులను పంచి పెట్టారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని రసమయి బాలకిషన్ ఓటర్లను కోరారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే, నాయకులు వస్తే హామీలపైన నిలయదీయాలని రసమయి పిలుపునిచ్చారు. మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4వేల పెన్షన్ తో పాటు బాకీ ఉన్న హామీలను ఆయన గుర్తు చేశారు. బాకీ కార్డులో ఉన్న అంశాలపైన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు కవ్వంపల్లి ఏమీ చేయలేదని ఆరోపించారు. అలుగునూర్ లో 50 పడకల ఆసుపత్రి హామీ ఏమైందని రసమయి ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో బీఆరఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సల్ల శారద రవీందర్, సింగిరెడ్డి స్వామి రెడ్డి, కంది అశోక్ రెడ్డి, కంది రామచంద్రా రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, సల్ల మహేందర్, అంజయ్య, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు అందజేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్



కరీంనగర్, జనతా న్యూస్ ఎ జనవరి 21 గతంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎన్నికల సమయంలో ట్రాఫిక్ విధుల్లో సమర్థవంతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్‌సిసి క్యాడెట్‌ల సేవలను గుర్తించి గౌష్ ఆలం, కరీంనగర్ పోలీస్ కమిషనర్, వారిని అభినందించారు. బుధవారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఎన్నికల వంటి కీలక సందర్భాల్లో పోలీస్ శాఖకు అండగా నిలిచి శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్‌సిసి క్యాడెట్లు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. క్యాడెట్‌లలోని సేవా దృక్పథం, క్రమశిక్షణ, సమయపాలన అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే క్యాడెట్‌లను సమన్వయం చేస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించిన ఎన్‌సిసి అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు, నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణలో భవిష్యత్తులో కూడా ఎన్‌సిసి క్యాడెట్‌ల సేవలను వినియోగించుకుంటామని సీపీ వెల్లడించారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపిలు వెంకటరమణ, భీంరావు, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, మేజర్ రవీంద్ర బాబు తదితర పోలీస్ అధికారులు, ఎన్‌సిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ , జనతా న్యూస్ ఎ జనవరి 21 పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి మానసిక ఉల్లాసం కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన 'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్‌ను బుధవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారికంగా ప్రారంభించారు. కమిషనరేట్ పరిధిలోని అస్త్ర కన్వెన్షన్ హాలు పక్కన గతంలో వినియోగంలో లేకుండా ఉన్న పాత యూనిట్ హాస్పిటల్ భవనాన్ని, సీపీ ప్రత్యేక చొరవతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పునర్నిర్మించి 'శౌర్య ఇండోర్ గేమ్స్ హాల్'గా తీర్చిదిద్దారు. ఈ హాల్‌లో టేబుల్ టెన్నిస్, స్నూకర్స్, క్యారం బోర్డులు, విశ్రాంతి కోసం మసాజ్ చైర్‌తో పాటు టీవీ హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఈ ఇండోర్ గేమ్స్ హాల్ హోమ్ గార్డ్ స్థాయి నుంచి కమిషనర్ స్థాయి వరకు ప్రతి పోలీస్ సిబ్బందికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసులకు క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని, తద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని పేర్కొన్నారు. పోలీసుల ఆరోగ్యం, మానసిక ఉల్లాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ వేదికను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు కమిషనరేట్ సిబ్బంది సీపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపిలు వెంకటరమణ, భీంరావు, ఏసీపిలు, ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌కు అరుదైన గౌరవం: గంగాడి కృష్ణారెడ్డి



హుజురాబాద్ ఎ జనతా న్యూస్ : ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, అతి చిన్న వయసులోనే జాతీయ అధ్యక్ష పదవికి ఎంపికైన నితిన్ నబీన్‌కు అరుదైన గౌరవం దక్కిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యారన్న సందర్భంగా హుజురాబాద్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి, మున్సిపాలిటీ పరిధిలో భారీ వాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 45 ఏళ్ల వయసులోనే పార్టీ చరిత్రలో అతి చిన్న వయస్కుడిగా జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చారిత్రక మార్పుగా పేర్కొన్నారు. ఇది యువ నాయకత్వానికి లభించిన గుర్తింపుగా అభివర్ణించారు. 1980 మే 23న పాట్నాలో జన్మించిన నితిన్ నబీన్ విద్యాభ్యాస దశ నుంచే రాజకీయ ప్రస్థానానికి పునాదులు వేసుకున్నారని తెలిపారు. చిన్న వయసులోనే బీహార్ శాసనసభకు ఎన్నికై, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారని చెప్పారు. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ బీజేపీ కోసం విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. నితిన్ నబీన్ ఎంపిక సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ వంటి అగ్ర నేతలు సన్మానించడం సామాన్య కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవంగా పేర్కొన్నారు. నితిన్ నబీన్ లాంటి యువ నేతకు జాతీయ స్థాయి బాధ్యతలు రావడంతో పార్టీ లో యువతకు, క్రియాశీల కార్యకర్తలకు భవిష్యత్తులో పెద్ద అవకాశాలు లభిస్తాయనే సంకేతమని అభిప్రాయపడ్డారు. నిస్వార్థ సేవ, క్రమశిక్షణ, సమర్థతతో పనిచేస్తే ప్రతి కార్యకర్త పార్టీ లో ఎదగవచ్చని, నితిన్ నబీన్ ఉదాహరణగా నిలుస్తారని అన్నారు. ఆయన మార్గనిర్దేశంలో త్వరలో జరగబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రం మహేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్, యాంసాని శశిధర్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్. జనతా న్యూస్ ఎ జనవరి 21, 2026 : కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలు సమర్పించి కేసుల పురోగతిని వివరించారు. శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రాబోయే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి వార్డు వారీగా కానిస్టేబుళ్లను నియమించాలని ఆదేశించారు. 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాలపై దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ఆస్తి నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు, పోక్సో కేసులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాలపై సీఈఐఆర్ (జజు×=) పోర్టల్ వినియోగం, సీసీటీవీ కెమెరాల జియో-ట్యాగింగ్‌ను పెంచాలని, ఆన్‌లైన్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ఎన్‌డీపీఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ తనిఖీలు ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపిలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు, సీఐలు, ఎసఐలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణను ప్రశంసించిన రాజస్థాన్ అధికారుల బృందం



కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ తీరును రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పరిశీలించి ప్రశంసలు కురిపించింది. జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలవుతున్నాయని బృందం సభ్యులు అభినందించారు. రామడుగు మండలం వెలిచాల గ్రామాన్ని సందర్శించిన బృందం, ఇంటింటి చెత్త సేకరణ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించింది. గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది రోజువారీగా చెత్తను సేకరించడం, గ్రామస్తులు తడి--పొడి చెత్తను వేరువేరుగా ఉంచి పారిశుద్ధ్య వాహనాలకు అందించడం, సేకరించిన చెత్తతో ఎరువుల తయారీ విధానం వంటి అంశాలను అధికారులు గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలను రాజస్థాన్ బృందం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు. మల్టీపర్పస్ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులకు అందజేస్తున్న రక్షణ కవచాలు, బీమా సౌకర్యాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. రాజస్థాన్ బృందంలో స్వచ్ఛభారత్ మిషన్ రాజస్థాన్ డైరెక్టర్ సాలోని కెంకా, గంగానగర్ జెడ్పీ సీఈవో గిరిధర్, బర్మార్ జెడ్పీ సీఈవో రవికుమార్, ఎస్‌బిఎం బ్యాంక్ డైరెక్టర్ మురళీ లాల్ శర్మ, ఈఈ రాజేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీధర్, రూరల్ వాటర్ సప్లై, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు

**పకడ్బందీగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు: కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ నగరపాలక సంస్థకు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు, సూచనల మేరకు నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికార యంత్రాంగంతో కలిసి ముందస్తు సన్నాహాలను ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన రిటర్నింగ్ అధికారుల గదుల కేటాయింపుపై రెండు కార్యాలయ భవనాలను కమీషనర్ సందర్శించారు. అధికారులతో కలిసి పలు గదులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు. నామినేషన్‌కు అనువైన గదుల ఎంపిక, వసతి సౌకర్యాల ఏర్పాటు, సీసీ కెమెరాల స్థాపన తదితర అంశాలపై అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా పంచాయితీ అధికారి,



నగరపాలక సంస్థ అధికారులతో కలిసి బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అలాగే ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ బాక్సుల భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు కోసం నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణను ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పూర్తిగా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా పూర్తి స్థాయి భద్రత, నిఘా నేత్రాల పర్యవేక్షణతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రతి బ్యాలెట్ బాక్సును క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే స్వీకరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎస్‌ఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ డిసిపి బషిరొద్దిన్, ఏసీపిలు వేణు, శ్రీధర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా వంగల లక్ష్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



కరీంనగర్, జనతా న్యూస్ : గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా వంగల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎలఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉప సర్పంచుల సమావేశంలో గుండ్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ వంగల లక్ష్మారెడ్డిని మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా ఎన్నుకున్నారు. మండలంలో ఉన్న 11 గ్రామ పంచాయతీల్లో 10 గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో గుండ్లపల్లి ఉప సర్పంచ్ వి. జ్యోతి, చీమలకుంటపల్లి ఉప సర్పంచ్ జి. ప్రవళిక, పీచుపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గోపాల్‌పూర్ ఉప సర్పంచ్ బి. శంకర్, మాదాపూర్ ఉప సర్పంచ్ కె. అనిత, యాస్వాడ ఉప సర్పంచ్ జి. భాగ్యలక్ష్మి, చాకలివానిపల్లె ఉప సర్పంచ్ కె. సంపత్, కాసింపేట్ ఉప సర్పంచ్ ఐలయ్య, గుండ్లపల్లి ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, జంగపల్లి ఉప సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ వంగల లక్ష్మారెడ్డితో పాటు ఉప సర్పంచులు మర్యాదపూర్వకంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ నూతన చైర్మన్‌తో పాటు ఉప సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

## సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**బహిరంగ సభ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కరీంనగర్. జనతా న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కరీంనగర్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన ఒక బహిరంగ సభలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా అభ్యంతరకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, అలాగే బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన జెండా గద్దెలపై చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో అపోహలు, ఉద్రిక్తతలకు దారి తీసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి వ్యాఖ్యలు శాంతిభద్రతలపై ప్రభావం చూపేలా ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. అవసరమైతే డీజీపీకి కూడా ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మీర్ షౌకత్ అలి, నాయకులు ఆరే రవి గౌడ్, మాజీ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, శాతవాహన యూనివర్సిటీ దీ=ూఎ అధ్యక్షులు చుక్క శ్రీనివాస్, నగర దీ=ూఎ అధ్యక్షులు బొంకూరి మోహన్, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ టికెట్ కోసం కంకణాల అనురాధ అనిల్ కుమార్ దరఖాస్తు

**32 ఏళ్ల పార్టీ సేవకు గుర్తింపుగా అవకాశం కల్పించాలని అభ్యర్థన**

కరీంనగర్ , జనతా న్యూస్ : కరీంనగర్ నగరపాలక సంస్థ 15వ డివిజన్ చింతకుంట నుంచి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన కంకణాల అనురాధ--అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, పార్టీ నాయకుడు మడుపు మోహనాచారిలకు దరఖాస్తు సమర్పించారు. గత 32 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీ



ఆదేశాల మేరకు అన్ని ఉద్యమాలు, కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన కార్యకర్తగా అనిల్ కుమార్‌కు గుర్తింపు ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందని తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతమవుతుందని, ఆ దిశగా తమ అభ్యర్థనను పార్టీ పెద్దలు సానుకూలంగా పరిగణించాలని ఆయన కోరినట్లు సమాచారం.

## కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ నేతల కీలక సమావేశం

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



సిద్దిపే, జనతా న్యూస్ : కరీంనగర్ ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం సిద్దిపేటలో నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలు, పార్టీ బలోపేతం, నేతల మధ్య సమన్వయంపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు సత్తు మల్లేష్, లింగమూర్తి, నాగుల సత్యనారాయణ గౌడ్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్--సిరిసిల్ల ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, హుస్నాబాద్, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయడం, నేతల మధ్య సమన్వయం పెంచడం, ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై చర్చించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కోసం గాలిపటాల పండుగ

**'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి గాలిపటాలు ఎగురవేసిన పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్**





సిద్దిపేట, జనతా న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం కమిషనరేట్ పరేడ్ మైదానంలో గాలిపటాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మెరిడియన్ స్కూల్, అంబిటస్ స్కూల్, వికాస్ హైస్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ స్వయంగా విద్యార్థులతో కలిసి గాలిపటాలు ఎగురవేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, ప్రాణం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. గాలిపటం ఎగురవేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటామో, రోడ్డుపై ప్రయాణించే సమయంలో కూడా అదే స్థాయిలో ఏకాగ్రతతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులకు, యువతకు సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని బాధ్యతగా గుర్తించాలంటూ పిలుపునిచ్చారు.

గాలిపటాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కమిషనర్ గారు స్వయంగాబహుమతులు అందజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పాఠశాలల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, అన్ని డివిజన్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com